
# సూర్య

www.suryaa.com


17వ వసంతంలోకి

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 11 జనవరి 2024 : పేజీలు 8





## గద్దర్ కుటుంబానికి

# అండగా ఉంటా

- గద్దర్ సమాధి వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి నివాళులు
- ధైర్యంగా ఉండండి మీ కుటుంబానికి అండగా ఉన్నాం
- ప్రజా యుద్ధనౌక గద్దర్ భార్యకు భట్టి భరోసా..
- ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి గద్దర్ నివాసానికి వెళ్లిన భట్టి విక్రమార్క



హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: సికింద్రాబాద్ వెంకటాపురం లోని మహాబోధి విద్యాలయం ఆవరణలో ఉన్న ప్రజా యుద్ధ నౌక గద్దర్ సమాధి వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం నివాళులు అర్పించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా భట్టి విక్రమార్క గద్దర్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిగతా 2లో

# పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ స్నేహ శబరీష్ చందా నగర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం హైటెక్ సిటీ రోడ్డు లో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ వ్యర్థాల నిలువ కేంద్రాన్ని తనిఖీ చేసి వాహనాల లో తీసుకు వచ్చే భవన నిర్మాణ వ్యర్థాలకు టన్నుకు వసూలు చేస్తున్న ఫీజులు మిగతా 2లో

# అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తనకు ప్రప్రథమ స్థానాన్ని కల్పించిన నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పని చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం 126 డివిజన్ షిరిడి హిల్స్, కూన మహాలక్ష్మి నగర్, రాజీవ్ గృాఎహకల్ప, భూదేవి హిల్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద 3వ రోజు కృాఎతజ్ఞత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# సమస్యల వలయంలో తెలంగాణ ఆర్టీసీ

- తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ప్రజా రవాణా సంస్థ కార్మికులు
- నమ్మించి వంచించిన గత ప్రభుత్వం అంటున్న కార్మికులు
- ప్రభుత్వంలో విలీన ప్రక్రియ అంత బూటకమని ఆరోపిస్తున్న కార్మిక సంఘాలు
- కొత్త సర్కార్‌తో వారి ఆశలు చిగురించేనా?





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: పది సంవత్సరాల కేసిఆర్ పాలనలో దగా పడ్డ ఆర్టిసి కార్మికుల సమస్య పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మిక సంఘాలు.తెలంగాణ రాష్ట్రములో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తమరి అద్వర్యములో అఖండ విజయం సాదించిన కాంగ్రెస్ పార్టీ విజయ ములో ఆర్టిసి కార్మికుల పాత్ర కూడా ఉన్నదనడ ంలో ఎటువంటి సందేహం లేదు. ఏ ఆత్మ గౌరవం గురించి తెలంగాణ ఉద్యమ ములో సకల జనుల సమ్మేలో పాల్గొని తెలంగాణ నహి దియాతో బస్ కా పయ్యా నహి చేలేగా శ్లోగను తో సమ్మె చేసి తెలంగాణ సాదించిన తరువాత టి.యస్. ఆర్. టి.సి. లో ఆత్మ గౌరవం లేకుండా ఆత్మాభిమానము చంపుకొని బాధ్యతలు నెరవేరుస్తున్నామని కార్మికుల ఆందోళన.పని భారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న కార్మికులు.....2014 లో 56740 మంది కార్మికులుంటే ఈ రోజూ 43000 మంది కార్మికులు ఉన్నారు. సూయరు 14000 వేల మంది కార్మికులు తగ్గారు. అప్పుడు 2014 లో ప్రతి రోజు 30 లక్షల కిలో మీటర్లు నడిపేవారు. ఇప్పుడు 14000 మంది తగ్గిన ఒక్క నియమాకము చేపట్టకుండా ఉన్న వారి పైనే విపరీతమైన పనిభారం పెంచి ప్రతి రోజు 2 లక్షల కిలో మీటర్లు పెంచడం వలన విపరీతమైన పనిభారాలు పెంచడమే కాకుండా వేదింపులకు, కక్షసాదింపులు గురి చేయడము వలన వీధి నిర్వహణలో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు కల్పించారు. అక్రమ ట్రాన్స్ ఫర్లకు, అక్రమ సస్పెన్షన్ లకు పాలుపడుతున్నారు. **జనాభా కనుగునంగా అందుబాటులో లేని బస్సులు** 2014 సం. లో మొత్తం 10,337 బస్సులు, మిగతా 2లో

# సమస్యల వలయంలో తెలంగాణ ఆర్టీసీ

**మొదటి పేజీ తరువాయి :**
అందులో అద్దె బస్సులు 1292, ఆర్ టిసి బస్సులు 9446, ఇప్పుడు ఆర్టిసి బస్సులు 6522. అద్దె బస్సులు 2914 మొత్తం 9446 అంటే సుమారు 900 బస్సులు తగ్గినవి. విశ్వనగరంగా అభివృఎద్ధి చెందుతున్న హైదరాబాద్ మహా నగరములోనే 800 బస్సులు తగ్గించారు.

**కార్మిక సంఘాల అణిచివేత.....** 2019 సం.లో 55 రోజుల సమ్మె జరిగిన అనంతరం ఆర్టీసిలో ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూ రాజ్యాంగం కల్పించిన చట్టాల పరిదిలో ఏర్పడిన కార్మిక సంఘాల కార్యకలపాలకు అనుమతించడములేదు. 2019 లో ఎన్నికల ప్రాసెస్ మొదలు పెట్టి మధ్యోలోనే ఆపివేసి 2 సం.రాలు ఆర్టిసి లో ఎన్నికలు అవసరము లేదు అని ప్రకటించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. కార్మిక సంఘాలకు బదులు సమస్యలు పరిస్కరించ గలిగె మౌలిక స్వభావము లేని సంక్షేమ మండల్లను ప్రోత్యహించారు. మాజీ ముఖ్యమంత్రి ప్రకటించిన 2 సం.ల పీరియడ్ అయిపోయిన తరువాత కూడా యూనియన్ కార్యకలాపాలకు అనుమతించలేదు. ఈ 10 సం. లో బి ఆర్ ఎస్ పార్టీ కేసిఆర్ ప్రభుత్వం కార్మికులకు నమ్మించి మోసం చేసింది.

**కార్మికుల సమస్యలు పరిష్కరించని గత ప్రభుత్వం**

1. 2013 పే స్కేలు యొక్క 50% ఎరియర్స్ గురించి 5 సం. రాలకు 75% వడ్డితో చెల్లించే విధంగా సెప్టెంబర్ 2015 సం. రములో బాండ్లు ఇచ్చారు. ఆ కాలపరిమితి సెప్టెంబర్ 2020 తో ముగిసింది. కానీ ఇప్పటికీ అట్టి ఆ బాండ్ల డబ్బులు చెల్లించలేదు..2. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరికి పి.ఆర్.సి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం 01.04.2017 నుండి రావలసిన పే స్కేలు ఇప్పటివరకు ప్రకటించలేదు.3. 2017 పే స్కేలు సమస్య పరిష్కారం కాకముందే 01:04. 2021 నుండి రెండవ పే స్కేలు అమలు కావలసి ఉన్నది..4. 2019 జూలై నుండి 2023 జులై వరకు 9 డి.ఏ. లు అమలు చేశారు కానీ అట్టి 173 నెలల డి.ఏ. అరియర్స్ ను ఇప్పటికీ చెల్లించలేదు.5. భవిష్యనీది ట్రస్ట్ నుండి ఆర్టిసి 1270 కోట్లు చెల్లించాలి ఎస్ఆర్బిఎస్ నుండి 540 కోట్లు, ఎసబిటి నుండి 140 కోట్లు పాత ప్రభుత్వము వాడుకున్నది.6. ఆర్టీసీ కార్మికులు ప్రైవేట్ అప్పుల భారీ నుండి కాపాడుకోవడం కోసం 60 సం. రాల క్రితం కార్మికులు ఏర్పాటు చేసుకున్న సిసిఎస్ కు ఆర్టిసి యజమాన్యం మా నెల జీతాలనుండి రికవరీ చేసిన డబ్బులు ఏ నెలకు ఆనెల చెల్లించకపోవడం వలన యజమాన్యం సిసిఎల్ కు రూ.1270 కోట్లు భాకి పడింది. హై కోర్ట్ ఆదేశాలు ఇచ్చినప్పటికి ఆ తీర్పును కూడా అమలు చేయలేదు. సిసిఎల్ పాలక మండలి కలపరిమితి 22.11.2021 తో ముగిసిపోయిన, ఇప్పటి ఎన్నికలు జరపకుండా పిఐసి కమిటితో నెట్టుకొచ్చాడు. గతములో లోన్ పెట్టిన 7 రోజుల లోపు లోన్ వచ్చేది, ఇప్పుడు 2 సం.రాలు అయిన రావడములేదు.7. రిటైర్ అయిన వారికి కనీసం సెటిల్మెంట్ డబ్బులు కూడా ఇవ్వలేదు. ప్రతినెలా మా జీతల నుండి రికవరీ అయిన డబ్బులు రిటైర్ కాగానే ఇవ్వాలి కానీ ఇప్పటికీ ఇవ్వలేదు.8. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు మరియు మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు డైరెక్ట్ రెగ్యులర్ రెకట్మెంట్ పోస్టులలో ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ గత ప్రభుత్వం కన్సాలిడేట్ పేమెంట్ పైన 3 సం.లు తరువాత రెగ్యులర్ చేస్తామని ఉద్యోగం ఇచ్చింది.పైన తెలిపిన సమస్యల నుండి కార్మికుల దృఎష్టి మళ్లించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికులకు ప్రభుత్వములో విలీనం చేస్తు అసెంబ్లీ బిల్ పాస్ కావడం ఆ తర్వాత రాష్ట్ర గవర్నర్ ఆమోదించడం 15 సెప్టెంబర్ 23 నాడు గజిట్ రావడం జరిగింది.కానీ ఇప్పటికీ ప్రభుత్వం ట్రెజరీ ద్వారా జీతాలు రాలేదు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జీతాలు రాలేదు. ఇప్పటికీ వీధి, విధానాలు ఖరారు కాలేదు. వీధి విధానాల రూప కల్పనలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యము కల్పించలేదు.ఇప్పటికీ తెలంగాణలో ఆర్టిసి కార్మికులు 2013 పొందుతున్న వేతనాలనే పొందుతున్నారు. గత 10 సం.రాలు నుండి వేతనాలు పెరగలేదు. ప్రతి సంవత్సరం కార్మికులకు కలిసే ఇంక్రిమెంట్ల పైన కోతలు పెడుతూ రాకుండా చేశారు మరియు లీవులు ఇవ్వకుండా ప్రతినెలా జీతములో కోతలు విధించారు.రిటైర్ అయిన వారికి రూ.300-3000 లోపు ఈపిఎఫ్ పెన్షన్ మాత్రమే వస్తుంది. రిటైర్ అయిన కూడా ఇప్పటికీ స్వంత ఇల్లు లేని వారు చాలా మంది ఉన్నారు. ఆరోగ్యం భాగ లేకుంటే చూపించలేని పరిస్థితులలో ఉన్నారు. కాబట్టి రిటైర్ అయిన వారి సమస్యలు కూడా పరిష్కరించవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉన్నది.

**పక్క రాష్ట్రం తో పోల్చుకుంటే....** టి.ఎస్.ఆర్.టి.సి. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కార్మికుల మధ్య వేతనాలలో ఉన్న వ్యత్యాసాలు ప్రాణాలు అర్పించి, కోట్లాడి తెచ్చుకున్న మన తెలంగాణ సమైక్య ఆంధ్ర కావాలని పోరాడి ఓడిపోయిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కార్మికుల జీతాలు మెరుగ్గా ఉన్నాయి. అటెండర్/శ్రామిక్ బేసిక్ పే10,800,అటెండర్/శ్రామిక్ బేసిక్ పే 20 వేలు,కండక్టర్ బేసిక్ పే12,010 వ్యత్యాసం ఉంది.కాబట్టి తమరి నూతన ప్రభుత్వం గత పది సంవత్సరాలనుండి కేసిఆర్ పాలనలో పెండింగులో ఉన్న ఈ దిగువ సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరుతున్నారు.

**పరిష్కరించవలసినసమస్యలు.....** 1. 01/04/ 2017 నుండి రావసిన వేతన సవరణ 16% ఇంటిరం రిలీఫ్ తోనే గత ప్రబుత్వము నెట్టుకొచ్చింది. కావున తమరు ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు వేతన సవరణ పూర్తి చేయాలని కోరుచున్నాము.2. ఆర్టిసి కార్మికులు ప్రభుత్వములో వీలీనం అయినందున వెంటనే వీధి, విధానాలు రూపకల్పనతో కార్మిక సంఘాలకు బాగస్వామ్యం కల్పించి కార్మిక సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కొత్త వీధి విదానాలను రూప కల్పన చేయాలి. 2021 వేతన సవరణతో పాటు ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా ఫిక్సేషన్ చేసి కొత్త జీతాలు అమలు చేయాలి. 3. 2013 వేతన సవరణకు సంబందించిన 50% అరియర్స్ యొక్క బాండ్ల డబ్బులు చెల్లించాలి.4. 173 నెలల డిఏ అరియర్స్ డబ్బులు చెల్లించాలి.5. సిసిఎస్ కు చెల్లించవలిసిన డబ్బులు మరియు . , ట్రస్టకు చెల్లించవలిసిన డబ్బులు ఇవ్వాలి.

6. 5 సం.లు టాక్స్ హాలీడే ప్రకటించాలి. పట్టణ / పల్లె వెలుగు బస్సులపై వస్తున్న నష్టాలను ప్రభుత్వము భరించాలి.7. ఆర్ టిసి ని అక్రమంగా ఆర్థికంగా నష్ట పరుస్తున్న ప్రైవేట్ వాహనాల అక్రమ రవాణా ను అరికట్టాలి.8. చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను, మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలి. కన్నాలిడేట్ పేమెంట్ పై నియమించిన వారిని రెగ్యులర్ చేయాలి. 9. రిటైర్ అయిన వారికి సెటిల్ మెంట్ డబ్బులు వెంటనే చెల్లించాలి. ఆసరా పెన్షన్ ఇవ్వాలి. తెల్ల రేషన్ కార్డ్ ఇచ్చి ఆరోగ్య స్కీములో చేర్చాలి. ఇల్లు లేని వారికి గృఎహ నిర్మాణాల ద్వారా ఇల్లు ఇవ్వాలి. 10. గత ప్రభుత్వం వత్తిడి వలన సంవత్సర కితం విఆర్ఎస్ తీసుకున్న కార్మికులకు ఇప్పటికీ సెటిల్మెంట్ డబ్బులు చెల్లించలేదు. అందులో ఇష్టం ఉన్న వారికి ఉద్యోగం అవకాశం కల్పించాలి. 11. తమరు ప్రకటించిన మహిళలకు ఉచిత ప్రయాణం గ్యారంటీని స్వాగతిస్తున్నాము. ఈ స్కీమ్ విజయవంతం కావడానికి కొత్త బస్సులు కొనవలసిన అవసరం ఏర్పడుతది మరియు కొత్త నియమకాలు చేపట్టవలసి వస్తుంది. ఆర్ టిసిని విస్తరించడానికి బడ్జెట్లో 3% నిధులను కేటాయించాలి. ఆర్టిసి కి ప్రభుత్వం చెల్లించవలసిన రాయితీలను ప్రతినెలా చెల్లించాలి.12. ఆర్టిసి లో వెల్ఫేర్ కమిటీ లను రద్దు చేయాలి. కార్మిక సంఘాలను అనుమతించాలి. గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలి.13. ఆర్టిసి ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ బృఎతి కల్పించాలి. 14. 2019 సమ్మె కాలములో కార్మికులపై పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలనే పలు సమస్యలను పరిష్కరించాలని నూతన ప్రభుత్వాన్ని కార్మికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# గద్దర్ కుటుంబానికి అండగా ఉంటా





**మొదటి పేజీ తరువాయి :** భట్టి విక్రమార్కను చూసి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న గద్దర్ భార్య గుమ్మడి విమల ను భట్టి ఓదార్చారు. మీరు ధైర్యంగా ఉండండి. మీ అందరికీ మేమున్నాం.గద్దర్ అన్నకుటుంబానికి మేమంతా అండగా ఉన్నాం. మీరు ఎందుకు అధైర్య పడుతున్నారని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గద్దర్ కుమారుడు సూర్యం కుమార్తె వెన్నెల కోడలు సరిత లతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న తర్వాత మహా బోధి విద్యాలయంలో ఉన్న గద్దర్ సమాధిని సందర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారు ఉన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

**మొదటి పేజీ తరువాయి :** వాటిని ప్లాం టుకు తరలించే విధానం తెలు సుకుని రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం మియాపూర్ లో పర్యటించి వార్డులలో ఇంటింటికీ చెత్త సేకరిస్తున్న స్వచ్ఛ ఆటోల హాజరు,క్యు ఆర్ కోడ్ ద్వారా హాజరు తీసుకునే విధానాన్ని పరిశీలించి, ఆటోల పనితీరును పరిశీలించి వార్డు ఎస్ ఎఫ్ ఏ లకు తగు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆటోలు గైరాజరు కాకుండా చూసుకోవాలని పారిశుధ్యం మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీ కృఎష్ణ ,వైద్యాధికారి కార్తీక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి :** ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో గత తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృఎద్ధిని, సంక్షేమాన్ని చూసి మీ ఇంటి బిడ్డగా నాకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. 3వ రోజు కృఎతజ్ఞత యాత్ర ప్రారంభం సందర్భంగా షిరిడి హిల్స్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానందను కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ అధ్యక్షులు సీహెచ్.దాసు, ప్రధాన కార్యదర్శి బి. చంద్ర శేఖర్, కోశాధికారి ఎం.శేషు, కాలనీవాసులు బండ మహేందర్, ఎం.ప్రభాకర్, లక్ష్మణ్, నాగేశ్వరరావు, గణపతి, జాన్, చందు, ఆదర్శ్, అనిల్, ఎస్.రాజు, డానియల్ పౌల్, రాజీవ్ గృఎహకల్ప ప్రభాకర్, వనం శ్రీను, మమత, లత, మాధవి, పరశురామ్, అంజయ్య, వెంకటస్వామి గౌడ్, నర్సిహ్మారెడ్డి, సంతోష్, యమున, అనిత, జితేందర్, కూన మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి గిరిబాబు, కాలనీవాసులు హనుమయ్య, జి. మహంకాళి, అనిత, చంద్రకళ, ఏ.సిద్ధయ్య, డాక్టర్ అంజయ్య, ఈస్తో రెడ్డి, నరసింహ, భూదేవి హిల్స్ విఠల్, దాసు, తిరుమల రెడ్డి, సోమయ్య, బాలకృఎష్ణ, ఉప్పలయ్య, రామకృఎష్ణ, మల్లా చారి, అంజయ్య, త్రివేణి, పార్వతమ్మ, గోపిక, విజయలక్ష్మి, కార్పొరేటర్ కే.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కృఎష్ణా గౌడ్, సయ్యద్ రషీద్, విఠల్ ముదిరాజ్, యువ నాయకులు జైహింద్, బాలకృఎష్ణ, మధు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్‌గా దీపాదాస్ మున్షీ

## దీపాదాస్ మున్షీని కలిసి అభినందనలు తెలియజేసిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ఇప్పటివరకు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గా మాణిక్రావ్ ఠాక్రే వ్యవహరించగా..ఇప్పుడు ఆయన స్థానంలో దీపాదాస్ మున్షీ ను నియమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం వెనుక మాణిక్రావ్ ఠాక్రే పనితీరు ఏంటో ఉంది..ఇక ఇప్పుడు త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధిష్టానం పలు మార్పులు చేసినట్లు తెలుస్తుంది. కాగా బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ గా నియమించబడిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి దీపా దాస్ మున్షీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన అభినందనలు తెలియజేశారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

## నియోజకవర్గ పూర్తి బాధ్యత ఇన్‌చార్జిలదే : సిఎం రేంత్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల్లో ముందుండి పని చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డి అన్నారు. అలాగే నియోజకవర్గంలో అభివృద్ధికి కాంగ్రెస్ ఇన్‌చార్జులకు పూర్తి భాధ్యతలు త్వరలోనే అధికారిక ప్రకటన ప్రభుత్వ పరంగా ప్రోటోకాల్ ఇచ్చే విధంగా ఇందిరమ్మ కో-ఆర్డినేటర్ల మంత్రుల సారథ్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జులకు అభివృద్ధి బాధ్యతలు అప్పగిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన 55 మందికి నియోజక వర్గ అభివృద్ధి ఇన్‌చార్జిలుగా పూర్తి స్థాయిలో బాధ్యతలను అప్పగించే విధంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందించారని, ఇందులో భాగంగానే మేడ్చల్‌జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌కు నియోజక్వర్గం అభివృద్ధి పూర్తి బాధ్యలు అప్పగించినట్లు బండి రమేష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా బండి రమేష్ తెలిపారు. అలాగే రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమస్వయం చేస్తూ విజయానికి కృషి చేయనున్నట్లు వివరించారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు కానున్నాయని ఈ కమిటీల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి కోఆర్డినేటర్‌గా ఉంటూ ప్రభుత్వ పరంగా అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు బాధ్యతలుగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. తమకు జిల్లా మంత్రులు సారథ్యంలో పనిచేయనున్నామని బండి రమేష్ తెలిపారు.

## ఇంటర్ బోర్డు కమిషనర్‌ను అభినందించిన ఫిజికల్ డైరెక్టర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను క్రీడల్లో ఫిజికల్ డైరెక్టర్లు ప్రోత్సహించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ శృాఎతి ఓజా ఐఏఎస్ చెప్పారు. నూతన కమిషనర్ గా పదవి బా. ద్యత స్వీకరించిన సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలను రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎ. బాల రాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. లక్ష్మయ్య, తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆమె దృాఎష్టికి తీసుకురావడం జరిగింది. కమిషనర్ శృాఎతి ఓజా ఐఏఎస్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఫిజికల్ డైరెక్టర్లు దీర్ఘ కాలిక అపరిష్కారంగా సమస్యలను పరిష్కరించేందుకు కృాఎషి చేస్తారని హామీ ఇచ్చారు. హై స్కూల్ పీడీలకు జూనియర్ కాలేజీలోకి ఫిజికల్ డైరె క్టర్లు గా ప్రమోషన్లు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ బి. జయప్రద భాయ్, హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. పర్వతాలు గౌడ్, ప్రధాన కార్యదర్శి జక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో రెండో శాఖను ఏర్పాటు చేసిన తమన్నా స్కిన్ అండ్ హెయిర్ కేర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : శ్రేష్ఠత మరియు వ్యక్తిగతీకరించిన చర్మ సంరక్షణ పరిష్కారాలకు దాని నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది, తమన్నా స్కిన్ మరియు హెయిర్ కేర్ పరివర్తన చర్మసంబంధ అనుభవాలను కోరుకునే వారికి విశ్వసనీయ గమ్యస్థానంగా ఉంది. కొత్త బంజారా హిల్స్ స్థానం పోషకులు ఆశించిన అసాధారణ సేవ మరియు నైవుణ్యం యొక్క అదే ప్రమాణం వాగ్దానం. ఈ కార్యక్రమంలో కవితా గులేచా, మన్సీ మాలిక్, నందిని గోయెల్, అషు గౌరీ, సంగీత గోయెంకా, నిర్మలా జబక్, జూహీ తాయెల్, రాధికా తల్వార్, తమన్నా రూజ్ తదితరులు పాల్గొన్నారు జైబ్ ఆర్కేడ్, రోడ్ వద్ద ఉన్న 10, బంజారా హిల్స్, 4 ఫ్లోర్ హైడ్, తెలంగాణ – కొత్త తమన్నా అవుట్లెట్ అధునాతన సౌకర్యాలు, కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, మరియు అత్యంత నైవుణ్యం కలిగిన చర్మవ్యాధి నివుణులు మరియు అందం నివుణుల బృాఎందం. క్లయింట్లు అనుకూలమైన చర్మ సంరక్షణ చికిత్సలు, అధునాతన జుట్టు సంరక్షణ పరిష్కారాలు మరియు సహజ తేజస్సును పెంచడానికి మరియు వునరుద్ధరించడానికి రూపొందించిన సౌందర్య చికిత్సల హోస్ట్తో సహా విస్తృాఎత శ్రేణి సేవలను ఎదురు చూడవచ్చు. తమన్నా స్కిన్ అండ్ హెయిర్ కేర్ సమగ్ర సౌందర్యం పట్ల నిబద్ధత, స్కిన్ కేర్ పట్ల వినూత్న విధానంలో ప్రతిబింబిస్తుంది.




బంజారాహిల్స్ బ్రాంచ్ చికిత్సల సమగ్ర సూట్ను అందిస్తుంది, మొటిమలు, వృాఎద్ధాప్యం, పిగ్మెంటేషన్, మరియు మరిన్ని వంటి వివిధ చర్మవ్యాధి ఆందోళనలను పరిష్కరిస్తుంది. సెలూన్లో డెర్మటాలజికల్ టెక్నాలజీలో తాజా వురోగతిని కలిగి ఉంది, క్లయింట్లు అత్యధిక నాణ్యత సంరక్షణను అందుకుంటారు.

కాప్రా, మేజర్‌న్యూస్ : ఇటీవల తెలంగాణ అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీ ఆర్ ఎస్ పార్టీ తరవున ఘన విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి కి శుభోదయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నియోజకవర్గ అభివృాఎద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు



## శ్రీనివాస్ వాసుదేవ్‌కు రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :విశాఖపట్నంలో వుట్టి పెరిగి అక్కడే ఆంధ్రా విశ్వవిద్యాలయం లో ఆంగ్లసాహిత్యంలో డాక్టరేట్ చేసిన శ్రీ శ్రీనివాస్ కలంపేరు వాసుదేవ్. తెలుగు ఆంగ్లభాషల్లో కవిత్వం, కథలు రాయటమే కాకుండా వ్యాసాలు విమర్శనాత్మక రచనలు, పలు పత్రికలలో కాలమిస్ట గా ఉన్నారు. పలు జాతీయ అంతర్జాతీయ పత్రికల్లో వీరి రచనలు ప్రచురితమయ్యాయి. వీరి ఆంగ్లసాహిత్యానికి రవీంద్రనాథ్ టాగోర్ మెమోరియల్ వురస్కారం రెడుసార్లు అందుకున్నారు. అలాగే అజాదీకా అమ్రంత్ మహోత్సవల్లో భాగంగా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం 2021 లో తమ రాష్ట్ర సాహిత్యఎకాడెమీ వురస్కారం తో సత్కరించింది. ఇవికాక మరెన్నో వురస్కారాలు వీరు సొంతం చేసుకున్నారు.

## అందాల రాణి కిరీటాన్ని సొంతం చేసుకున్న శ్రావ్య చిల్ల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మిస్ అండ్ మిసెస్ ఇండియా క్వీన్ ఆఫ్ హార్ట్స సంస్థ నిర్వహించిన అందాల పోటీలలో తాను సౌత్ ఇండియా క్రౌన్ తో పాటు మిస్సెస్ ఫిట్, మిసెస్ పర్ఫెక్ట్ బాడీ -2024 వంటి రెండు సబ్ టైటిల్ లను కూడా సాధించడం జరిగిందని హైదరాబాద్ వాసి, విజేత శ్రావ్య తెలిపారు. ఢిల్లీలోని నోయిడాలో జరిగిన అందాల పోటీల్లో ఫైనల్ కు మొత్తం 36 మంది ఎంపిక కావడం జరిగిందన్నారు. 5రాష్ట్రాల సౌత్ జోన్ కిరీటం తనను వరించడం సంతోషకరమన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు గత ఆరు నెలల నుండి ఫిట్నెస్, క్యాట్ వాక్, మాట్లాడే విధానం, ప్రశ్నోత్తరాల పై శిక్షణ పొందడం జరిగిందన్నారు. తాను టైటిల్ పొందెందుకు విశేషంగా శ్రమించానన్నారు. అందరూ ఫిట్ గా ఉండాలి పెళ్లికి ముందు కానీ పెళ్లి తర్వాత గాని ఫిట్నెస్ పై దృాఎష్టిపెట్టాలని...ఎల్లప్పుడు దృాఎఢంగా ఉండాలని ఇచ్చిన సందేశం కూడా టైటిల్ పొందేందుకు దోహదపడిందన్నారు. తాను ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ అని ఇద్దరు పిల్లల తల్లిని అయినప్పటికీ పట్టుదలతో సాధించానన్నారు. ఈ గెలువులో తన కుటుంబ సహకారం మరువలేనిదని శ్రావ్య అన్నారు.

## అభినందన



TNGOS సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ కి అసోసియేటెడ్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు శాగంటిఅయోధ్య మరియు హైదరాబాద్ యూనిట్ కార్యదర్శి బొల్లం మహేందర్ వైస్ ప్రెసిడెంట్ కృాఎష్ణారెడ్డి వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ సెక్రటరీ సుఖేష్ కుమార్ రామ్మోహన్ కోశాధికారి వరప్రసాద్ ఆర్గనైజ్ సెక్రటరీ నరేందర్ జాయింట్ సెక్రెటరీ శంకర్ శ్రీనివాసు కార్యవర్గ సభ్యులు మహేష్ అభినందించారు.

**ముషీరాబాద్ మేజర్ న్యూస్...**

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD**

OP No. 125 of 2023

Between :
VENKATAJANAKINATH DRONAMRAJU .... Plaintiffs
AND
1) M/s Integrated Registry Management Services Pvt Ltd
2) M/s Apollo Hospitals Enterprises Ltd .... Respondents

Whereas the above named Petitioner has instituted a suit for declaration Succession. Case stands posted on 07-02-2024 at 10.30 AM if anybody have got any objection for grant of the above relief in favour of the said Petitioner they may file their objection before the Hon'ble Court on the said date. Otherwise the matter will be heard and decided as per the rules.

" BY ORDER OF THE COURT"

**T.SHARATH**
**JAIDEEP KUMAR**
**AMRITRAJ**
**N.MEENAKSHI,**
Advocates
Counsel For Petitioners C-3, 3rd Floor, 8-2-350/6/2, Vamsiramjyothi, Square, Road No.3, Banjara Hills, Hyderabad Mob: 9000100300

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయండి

## బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ ఇంద్ర గాంధీ పురం కాలనీ ఎన్నికల లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను మియాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు . బండి రమేష్ యూసుఫ్ ని అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మరింత అభివృఎద్ధి చెందే విధంగా చూడాలని కాలనీ సమస్యలు ఉంటే తన దృాఎష్టికి తీసుకు వస్తే అభివృాఎద్ధి చేసేందుకు కృాఎషి చేస్తామని వారికి బండి రమేష్ హామీ ఇచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని తెలిపారు. ఇందిరాగాంధీ పురం చెందిన మహమ్మద్ గౌస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో నవాబు, వాసిముద్దీన్, పప్పు ,ఎమ్ము, ఇజాజ్, రవాజ్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







దుండిగల్ మేజర్ న్యూస్ : రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు గండి మైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేశామని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సూచించారు. తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ప్రజాతీర్పును గౌరవించి ఐదేండ్లపాటు ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రజాపాలన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని సూచించారు.

# గౌడ సంఘం సమస్యలు పరిష్కరిస్తా

## ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి



జ కాప్రా, మేజర్‌న్యూస్ : గౌడ సంఘం సభ్యుల సమస్యను పరిష్కరిస్తానని ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘంలకు చెందిన ఐదు ఎకరాల భూమి సర్వే నంబర్ 278 జిహెచ్ఎంసి, ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు అక్రమంగా వాకింగ్ ట్రాక్, అక్రమ పైప్ లైన్ పనులు చేపడుతుండడంతో చర్లపల్లి గౌడ సంఘం సభ్యులు ధర్నా నిర్వహించారు.ఇట్టి విషయం ఎంఎల్ఏ దృాఎష్టికి తీసుకెళ్లగా బుధవారం గౌడ సంఘంనకు చెందిన స్థలాన్ని ఎంఎల్ఏ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్ష కార్యదర్శులు కె ఆనంద్ రాజు గౌడ్,ఆర్ రాంచందర్ గౌడ్,బి రాజుగౌడ్, ఆర్ నరసింహ గౌడ్, ఎన్ అశోక్ గౌడ్,బి అంజయ్య గౌడ్, బి ఆనంద్ గౌడ్, ఆర్ నాథం గౌడ్,బి రాములు గౌడ్,కె ప్రేమ్ గౌడ్,ఆర్ బాబు గౌడ్,కె శ్రీ కాంత్ గౌడ్,జ్ఞానేశ్వర్ గౌడ్,శ్రీ రాములు గౌడ్,బి క్రాంతి గౌడ్, ఎన్ భాను గౌడ్,రంజిత్ గౌడ్. రాకేష్ గౌడ్,సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం



ముషీరాబాద్/ మేజర్ న్యూస్ : రత్న జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా వి ఉమా శంకర్ ప్రధాన కార్యదర్శిగా పి సుధాకర్ రెడ్డి కోశాధికారిగా సిపి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులుగా అహ్మద్ హుస్సేన్ ఎండి ఉస్మాన్ జాయింట్ సెక్రెటరీగా సిద్ధికి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎండి అక్రమ్ షేక్ హైదర్ సలహాదారులుగా వి హనుమంతరావు డాక్టర్ ఎస్. శ్రావణ్ కుమార్ లు ఎన్నికయ్యారు ఎన్నిక పరిశీలకులుగా విష్ణువర్ధన్ రెడ్డి కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ బాలకృాఎష్ణారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ఇవ్వకముందే కొన్ని కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని వాటిని వెంటనే ఆపేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా 360 కాలేజీలకు ఉన్న మిక్స్ ఆక్యుపెన్సీ సమస్యను పరిష్కరించాలని పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్సీ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

# హ్యాపీ మొబైల్స్ స్టోర్స్‌లో సంక్రాంతి ఫెస్టివల్ ఆఫర్స్




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో 85+ స్టోర్స్ తో తిరుగులేని ఆఫర్స్ ఇస్తూ 15 లక్షలు పైగా వినియోగదారుల ఆనందానికి కారణమైన హ్యాపీ మొబైల్స్ ఇప్పుడు సంక్రాంతి పండుగ సందర్భంగా మొబైల్స్ ,్రా స్మార్ట్ మరియు పై తిరుగులేని ఆఫర్స్ తో సంక్రాంతి అంటేనే హ్యాపీ అనే నినాదంతో కస్టమర్స్ కి అత్యద్భుతమైన ఆఫర్స్ ఇప్పుడు మరింత చేరువలో...మొబైల్స్ ,్రా స్మార్ట్ మరియు కొనుగోలు పై అత్యధికంగా 5% శాతం వరకు క్యాష్ బ్యాక్ పొందే అవకాశం అందిస్తున్నామని, తమ కస్ట మర్లకి ఆన్లైన్ కన్నా బెటర్ ఆఫర్స్ తో పాటుగా ఎన్నో అత్యద్భుతమైన డీల్స్, ఆఫర్స్ మరియు స్పెషల్ డిస్కౌంట్స్ ఎన్నో ఈ సందర్భంగా అందిస్తున్నామని హ్యాపీ మొబైల్స్ యాజమాన్యం ప్రకటించింది.

– మీ ఫేవరెట్ బ్రాండ్ స్మార్ట్ ఫోన్ ()కొనుగోలుపై మెగా డిస్కౌంట్ తో పాటుగా స్మార్ట్ కాలింగ్ వాచ్ పూర్తిగా ఉచితం. – అంతేకాకుండా స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై అత్యధికంగా 38% శాతం వరకు డిస్కౌంట్ సౌకర్యం కలదు. – 32 ్రా స్మార్ట్ ధర కేవలం 6,999/– మాత్రమే. – అన్ని రకాల బ్రాండెడ్ మోడల్స్ ఇప్పుడు మరింత చేరువలో, మరియు ప్రారంభ ధర కేవలం 18,999/– మాత్రమే.– 4 మొబైల్ కొనుగోలుపై 29% శాతం డిస్కౌంట్ పొందండి.– 57 (4+64) మొబైల్ ధర కేవలం 9,999/– మాత్రమే.– 78 5 (8 +128) మొబైల్ ధర కేవలం 17,999/– మాత్రమే.– 10 5 (12 +256) మొబైల్ ధర కేవలం 34,999/– మాత్రమే.అన్ని మొబైల్ పై అత్యధికంగా 65% వరకు తగ్గింపు.ఎక్స్చేంజి ఆఫర్స్ మరియు ప్రైస్ డ్రాప్ తో పాటు ఒక సంవత్సరం ఎక్స్టెండెడ్ వారంటీ తో వన్ టైం స్క్రీన్ రీప్లేస్మెంట్ సౌకర్యం కలదు.

# షాబాద్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

## - ఈ కేంద్రంతో 35 వేల మందికి ప్రయోజనం




హైదరాబాద్, 10 జనవరి 2024: అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇన్‌కమ్యూనిటీస్ ప్రోగ్రామ్‌లో భాగంగా పునరుద్ధరించిన షాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) డీఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం చుట్టు పక్కల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కమ్యూనిటీలలో జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఏడబ్ల్యుఎస్ చూపిన నిబద్ధతకు ఇది తార్కాణమన్నారు. గత నెలలో ఏడబ్ల్యుఎస్ షాబాద్‌లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ (టీఎస్ఎంఎస్) పునరుద్ధరణ, సుందరీకరణ పూర్తి చేసిందన్నారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రం మూడు వేల మందికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు. కమ్యూనిటీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండేలా చూసుకోవడంలో ఇది ఒక పెద్ద ముందడుగు అన్నారు. 35 గ్రామాలలోని 35 వేల మంది రోగులకు ఈ కేంద్రం ద్వారా ప్రయోజనం చేకూరనుందన్నారు. ప్రసూతి, ఇమ్యునైజేషన్ నుంచి ఔట్ పేషెంట్ సేవలు,అత్యవసర సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఏడబ్ల్యుఎస్ డేటా సెంటర్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ కెవిన్ మిల్లర్ మాట్లాడుతూ కమ్యూనిటీలపై సానుకూల ప్రభావం చూపడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. షాబాద్‌లోని ఆరోగ్య కేంద్రం పునరుద్ధరణ, రంగారెడ్డి జిల్లాలోని నెద్నూర్, మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు, షాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు (గ్రామీణ శిశుసంరక్షణ కేంద్రం) పునరుద్ధరణ చేపట్టామన్నారు. ఆరోగ్య సంరక్షణ కేంద్రం పునరుద్ధరణలో భాగంగా.. గదులన్నీ పూర్తిగా మార్చడంతో పాటు వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు, ఆరోగ్య కేంద్రానికి ఆనుకొని ఉన్న పార్కింగ్ స్థలం నిర్మాణం ఉన్నాయన్నారు. భవనం దెబ్బతినకుండా వాటర్ ప్రూఫింగ్ చేశామన్నారు. ఈ కేంద్రంలోని లోపల,వెలుపల భాగాలకు కొత్త రూపు ఇచ్చామన్నారు. కొత్త ఫర్నిచర్ అందించామన్నారు. ఏడబ్ల్యుఎస్ బేబీ వార్మర్‌లు, వీల్‌చైర్లు, స్టెరిలైజర్‌లు, బ్లడ్ ప్రెజర్ మానిటరింగ్ మెషీన్‌లు, నెబ్యులైజర్‌లు వంటి వైద్య పరికరాలతో సహా కేంద్రానికి అవసరమైన వస్తువులను కూడా సరఫరా చేశామన్నారు. ఏడబ్ల్యుఎస్ ఇండియా.. సెర్చ్ సపోర్ట్ తో ఈ సెంటర్ పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోఅనురాధ, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ దామోదర్,ఎంఆర్వో అప్పల నాయుడు, సర్పంచ్సుబ్రమణేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, ఏడబ్ల్యుఎస్ డేటా సెంటర్ ఆపరేషన్స్, ఆసియా పసిఫిక్, జపాన్, చైనా డైరెక్టర్ సాజి పీకే తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శంకరాచార్య చంద్రశేఖరేంద్ర 30వ ఆరాధనోత్సవాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పవిత్రమైన భారతదేశంలో ధార్మిక ఉన్నతి కలగాలని, అప్పుడే దేశంలో సమగ్ర వికాసం పరిపూర్ణం అవుతుందని ప్రస్తుత కంచి కామకోటి 70వ పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. పద్మారావు నగర్‌లోని కౌతా కామకోటి కళ్యాణ నిలయంలో సోమవారం సాయంత్రం కంచి కామకోటి 68వ పీఠాధిపతి, శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి పరమాచార్య స్వామి వారి 30వ ఆరాధనోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిచే దేవుడిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి 1994 జనవరి 8వ తేదిన శివైక్యం చెందారని అన్నారు. ఆసేతు హిమాచలం కాలినడకన పర్యటించి సనాతన ధర్మాన్ని వ్యాపింపచేశారని అన్నారు. 1964లో హైద్రాబాద్ వచ్చి 40 రోజులపాటు పద్మారావనగర్‌లో బస చేశారని తెలిపారు. ధర్మ ప్రచారం జరగాలని, సంస్కృత భాషా ప్రచారం జరగాలని, వేద విద్యాభ్యాసం జరగాలని ఆయన సంకల్పించారని అన్నారు. అందుకే కంచిపీఠం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాశీలో వేదవిద్య పాఠశాల నిర్వహిస్తున్న పండితులు దేవదత్త గోవింద్ పాటిల్‌ను సన్మానించారు. చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి జీవిత విశేషాలతో, 95 ఏండ్ల వయస్సులో సీనియర్ జర్నలిస్టు హిందూ గణేశన్ రంచించిన పుస్తకాన్ని స్వామీజీ విడుదల చేశారు. అనంతరం 'అఖిల భారత అగ్నిహోత్రి సభ' వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు, మాజీ ఎంపి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, విద్యాశాఖ కమీషనర్ శ్రీవల్లి దేవసేన, రచయిత విజయేంద్రప్రసాద్, పద్మారావునగర్‌లోని స్కందగిరి సుబ్రమణ్య స్వామి దేవాలయం కమిటీ చైర్మన్, మాజీ ఐఏఎస్ ఎల్వి సుబ్రమణ్యం, మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమని, శ్రీకార్య నిర్వహణాధికారి చల్ల విశ్వనాథ శాస్త్రిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సాహెబ్‌నగర్ పాఠశాల విద్యార్థులు

## విద్యార్థులను అభినదించిన విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సిద్దిపేటలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్గీ పోటీలకు ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి సాహెబ్‌నగర్ లోని నక్క భాగ్యమ్మయాదవ్, నక్క బాలమ్మయాదవ్, నక్క వెంకటస్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 11,12, 13, 14 తేదీలలో హైదరాబాద్ జిల్లా తరపున సిద్దిపేటలో జరిగే 49వ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి శ్రీను నాయక్, ఉపాధ్యాయులు నాగశేషులు, నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్‌లు విద్యార్థులను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్తాయిలో అర్హత సాధించడం సంతోషంగా ఉందని, పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు




ఉంటాయన్నారు. విద్యాభిమానిగా, నక్క ఫౌండేషన్ చైర్మన్‌గా ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఎక్సైజ్ శాఖ బదిలీల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

## బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆంధ్రలో పని చేస్తున్న తెలంగాణ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగులను తిరిగి రాష్ట్రానికి తీసుకురావాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగేందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ఆంధ్ర ప్రభుత్వం ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రానికి వెళ్లేందుకు క్లియరెన్స్ ఇచ్చినా... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 636 మంది ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురాకుండా నిర్లక్ష్యం చేసిందని ఆక్రోశించారు. గత పదేళ్లుగా కుటుంబానికి దూరంగా ఆంధ్రలో పని చేస్తున్న ఉద్యోగుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమ బదిలీలపై విచారణ చేపట్టాలని కోరారు. ఎక్సైజ్ శాఖలో సాధారణ బదిలీలు , ప్రమోషన్లు గత ఐదేళ్లుగా జరగలేదని... పైరవీల ద్వారానే బదిలీలు , ప్రమోషన్లు జరిగాయని ఆరోపించారు. అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయనకు అనుకూలంగా ఉన్నవారికే ప్రమోషన్లు , కోరిన చోట బదిలీలు చేశారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ లోని టానిక్ లిక్కర్ మార్ట్ కు గత ప్రభుత్వం స్పెషల్ జీవో ఇచ్చి , ఐదేళ్ల వరకు టెండర్ అనుమతి ఇచ్చారన్నారు. ఆ షాపు రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు బినామీ అయిన అనిత్ రెడ్డి నడుపుతున్నారని తెలిపారు. ఈ అంశాలపై ఎక్సైజ్ శాఖ కమిషనర్ , ప్రిన్సిపాల్ సెక్రెటరీ , మంత్రి జూపల్లి కృాష్ణారావు కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు వివరించారు. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని రాచాల డిమాండ్ చేశారు.

## సిఐ జలంధర్‌రెడ్డిని శాలువాతో సత్కరించిన గద్దె విజయ్‌నేత

### మెమొంటో బహుకరణ



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవిశ్రాంత సేవలు అందించి బదిలీపై వెలుతున్న సి.ఐ జలందర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అద్యక్షులు గ ద్దె విజయ్‌నేత మిత్ర బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐకి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి బద్రతల పరిరక్షణలో అనుక్షణం తనదైన శైలిలో వ్యవహరించి అవిశ్రాంత సేవలు అందించిన సిఐ జలందర్‌రెడ్డి వనస్థలి వాసుల మనస్సుల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ శీను, కార్పెంటర్ దుర్గారావు, కార్పెంటర్ అంజి, లక్ష్మణ్, అయ్యప్ప, అలీ, శశాంక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి జోనల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృాష్ణ రాజ్ వుత్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమినేని ప్రవీణ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ ముదిరాజ్, కేబుల్ శ్రీను, నవాజ్ భాయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్, కలికోట బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సారు... గొల్ల కురుమల గోడు వినండి

- అప్పు చేసి డీడీలు కట్టినమ్
- మిత్తిలు పెరుగుతున్నాయి గాని గొర్రెలు రాలే
- గొర్రెలైనా ఇవ్వండి... డీడీలైనా వాపస్ చేయండి
- గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీ రాములు యాదవ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీని తక్షణమే చేపట్టాలని గొర్రెల మేకల పెంప కందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీ రాములు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులైన గొల్లకురుమలు అప్పు తెచ్చి రూ.43,750 చొప్పుల డీడీల రూపంలో నగదు చెల్లించారని తెలిపారు. తెచ్చిన అప్పుకు మిత్తిలు పెరిగిపోతున్నాయని , గొర్రెల యూనిట్లు అందలేదని, ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని లబ్ధిదారులకు గొర్రెలైనా ఇవ్వాలి.. లేదంటే నగదును తిరిగి వెనక్కి ఇవ్వాలని రాములు యాదవ్ డిమాండ్ చేశారు. అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రెండో విడత గొర్రెల పంపిణీ ప్రక్రియ చేపడతామని కాంగ్రెస్ అభయహస్తం ఎన్నికల్లో హామీనిచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులైనా ఇప్పటిదాకా గొర్రెల పంపిణీ పథకంపై సమీక్షించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఈ పథకంపై ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో స్పష్టంచేయాలని ప్రశ్నించారు. గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. లబ్ధిదారులకు యూనిట్ కింద 20 గొర్రెలు ఒక పొట్టేలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు యూనిట్ ధర రూ.1.75 లక్షలుగా నిర్ణయించింది. ఇందులో లబ్ధిదారులు 25శాతం వాటా అంటే రూ.43,750 చెల్లిస్తే మిగతా రూ.1,31,250 లను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేలా పథకానికి రూపకల్పన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 లక్షల మంది లబ్ధిదారుల్లో 3.38 లక్షల మందికి యూనిట్లు అందలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు 31,352 మందికి యూనిట్లు ఇచ్చారు. వీరిని మినహాయిస్తే ఇంకా 3,06,448 మందికి యూనిట్లు అందాల్సి ఉన్నదని రాములు యాదవ్ వివరించారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం ఈ మేరకు చొరవ తీసుకొని పెండిం గ్‌లో ఉన్న లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జే రామకృష్ణ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; బుధవారం మహేంద్రహిల్స్ లోని రామకృాష్ణ కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి తమ కార్యక్రమాలతో రూపొందించిన 2024 నూతన క్యాలెండర్ ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జే రామకృాష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఇంటికి భారతీయ జనతా పార్టీ చేరేందుకు , రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీ తో బిజెపి ని గెలిపించేందుకు అన్ని రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈసారి మల్కాజ్ గిరి పార్లమెంట్ సీటు కచ్చితంగా గెలుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్, సతీష్, నర్సింగ్ రావు, బిఎన్ శ్రీనివాస్, పర్శురాం, వార్డ్ అద్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నూతన జోనల్ కమిషనర్‌గా అభిలాష అభినవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు ఆమెను కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మీడియా విభాగం ఇన్చార్జి ఎర్ర యాకయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి, మోహన్ నాయక్ , మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యారా శ్రీనివాస్ , మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చర్లపల్లి డివిజన్

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ మరియు సెయింట్ జోసెఫ్ కాలనీలో 1250 మీటర్ల సిసి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అరకొర పనులను కూడా వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మహేష్ గౌడ్ ,జిహెచ్ఎంసి ఆధికారులు,సిబ్బంది,డివిజన్ నాయకులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీని అందించడానికి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో బజాజ్ మార్కెట్స్ భాగస్వామ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: బజాజ్ ఫిన్సర్వ్ అనుబంధ సంస్థ బజాజ్ మార్కెట్స్, బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్లను అందించడానికి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వీటిపై సీనియర్ సిటిజన్లు 8.25% వరకు వడ్డీ, అదనంగా 0.50% వడ్డీని పొందగలుగుతారు. బజాజ్ మార్కెట్ల ద్వారా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడంలో అనేక ఆకర్షణీయమైన విశిష్టతలు ఉన్నాయి. ఒక వ్యక్తి ఛ1,000 కంటే తక్కువ మొత్తాన్ని కూడా పెట్టుబడి పెట్టవచ్చు. దీని వలన ఇది విస్తృాఎత శ్రేణి మదుపరు లకు అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా, ఇది విశేషమైన సౌలభ్యాన్ని అందిస్తుంది, వ్యక్తులు మెచ్యూరిటీ సమయంలో లేదా త్రైమాసిక ప్రాతిపదికన చెల్లింపులను ఎంచుకో వడానికి ఇది వీలు కల్పిస్తుంది. పొదువు ఖాతాను తెరవాల్సిన అవసరం లేకుండానే ఎఫ్ డిలలో పెట్టుబడిని కూడా అనుమతిస్తుంది. వివిధ కాలవ్యవ్ధుల ఎంపికల లభ్యత కస్ట మర్లు తమ పెట్టుబడు లను నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాలతో అనుగుణ్యం చేసుకు నేందుకు వీలు కల్పిస్తుంది. సీనియర్ సిటిజన్లు అధిక వడ్డీ రేట్లను పొందవచ్చు. పన్ను-అవగాహన ఉన్న పెట్టుబడిదా రులు ట్యాక్స్ సే వర్ ఫిక్స్ డిపాజిట్ల ప్రయోజనాన్ని పొందవచ్చు. బజాజ్ మార్కెట్లు కనీస డాక్యుమె ంటేషన్తో వేగ వంతమైన అప్లిక ేషన్ను అందించడం, తక్షణ ఆన్లైన్ బుకింగ్లను సులభతరం చేయడం మరియు సులభ మైన ప్లానింగ్ కోసం ఫిక్స్ డిపాజిట్ కాలిక్యులేటర్ను అందించడం, వివిధ ఎఫ్ డి పథకాలను పోల్చడం ద్వారా ఈ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తాయి. తమ సంపదను నిర్మించుకోవ్డానికి సురక్షితమైన, ఒత్తిడి లేని విధానం కోసం వెతుకుతున్న వారికి ఎఫ్ డి లలో పెట్టుబడి పెట్టడం ప్రయోజనకరంగా ఉండవచ్చు. ఈ ప్లాట్ఫామ్ ఇతర ప్రముఖ బ్యాంకులు, ఎన్బిఎఫ్సిల నుండి ఎఫ్డిలను అందిస్తుంది, అలాగే తమ ఆర్థిక సంక్షేమ లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడే అనేక రకాల పెట్టుబడి పథకాలను కూడా అందిస్తుంది.

# జలమండలి ఎండీని కలిసిన వాటర్ వర్క్స్ అసోసియేషన్ ప్రతినిధులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి నూతన ఎండీగా బాధ్యతలు స్వీకరించిన సి.సుదర్శన్ రెడ్డిని వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎండీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి బి.జయరాజ్, ప్రతినిధులు అక్తర్, రామచంద్రరెడ్డి, లక్ష్మీనారాయణ, జమీల్, జంగయ్య, ఎల్లయ్య, అఫ్జల్ పాషా, నర్సింగ రావు, శ్రీహరి, శివరాం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి వారికి సేవలందిస్తా

## ఎమ్మెల్యే కేపీ



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి వారికి సేవలందిస్తానాని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కడం అదృాఎష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి శుభాకాంక్షలు తెలిపడంతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరింపజేసారు. అనంతరం పలువురు ప్రజలు తమ సమస్యలను విన్నవించగా అక్కడికక్కడే అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో కేసీఆర్ సర్కారులో ప్రజలకు అభివృాఎద్ధి, సంక్షేమ ఫలాల పంపిణీలో భాగస్వామిగా ఉండడం ఆనందాన్నిచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.

## అర్బన్ ఫారెస్ట్‌కు నూతన డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ కుమార్ శెట్టి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ గా ఎస్.వి.ప్రదీప్ కుమార్ శెట్టి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డైరెక్టర్ డాక్టర్ బి.ప్రభాకర్ ఆయనకు అర్బన్ ఫారెస్ట్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఉద్యోగుల సహకారంతో హెచ్ఎండిఏ ప్రాముఖ్యతను పెంచేందుకు కృాఎషి చేస్తానని కొత్త డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శెట్టి తెలిపారు.

# స్పోర్ట్స్ మీట్




టీఎన్జీఓ 9వ స్పోర్ట్స్ మీట్ లో హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. **ముషీరాబాద్/ మేజర్ న్యూస్**

# క్యాలెండర్ ఆవిష్కరణ



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం లోని బోలకపూర్ డివిజన్లోని బోలకపూర్ హౌస్ దగ్గర ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ ప్రెసిడెంట్ రాకేష్, సంజీవ్, శంకర్ గౌడ్, ఉమాకాంత్, శంకర్, పబ్బా కృాఎష్ణ, నర్సింగరావు, దుర్గా స్వామి, రహీం తదితరులు పాల్గొన్నారు



నూతన సంవత్సరం సందర్భంగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కి , ఎమ్మెల్యే వారి నివాసంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగరావు , కొత్త రామ రావులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం , రాము, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణ కుంభ పురస్కారం



రాజమండ్రిలో జరిగిన రెండవ ప్రపంచ తెలుగు మహాసభలలో డా.భీమన్న పేరు మీద పూర్ణకుంభపురస్కారం ప్రదానం చేసారు. ఈమేరకు హైమవతి భీమన్న ఓ ప్రకటనలో తెలిపారు. **– ముషీరాబాద్ / మేజర్ న్యూస్**



జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ ని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ లో వున్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. దీనికి గాను కమిషనర్ సానుకూలంగా స్పందించిన ట్లు ఆయన తెలిపారు.

# అయ్యప్ప నామ శరణాలతో స్వాముల ఇరుముడి

## ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ బాల మణికంఠ దేవాలయం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి10):అయ్యప్ప నామ శరణాలతో శ్రీ బాల మణికంఠ దేవాలయ ఆవరణలో మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఇరుముడి పూజలు వైభోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠిన దీక్షలు పూని, శబరిమలై వెళ్ళుటకు అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకునేందుకు ఉదయాన్నే మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ దేవాలయానికి చేరుకున్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం కేరళలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ సహాయ అర్చకులు నంబూద్రి ఉన్నికృష్ణన్, ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు చేశారు.ఎడ్ల కృష్ణారెడ్డి,వాసుదేవా రెడ్డి రఘువీర్ రెడ్డి సోదరులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చుక్క శివకుమార్, జగన్మోహన్ రెడ్డి గురుస్వామి, జైపాల్ రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్,నందీశ్వర్ పాల్గొన్నారు.

# జోరుగా ముగ్గుల పోటీలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 10): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మల్లన్నటెంపుల్ వద్ద మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, కృషి పౌండేషన్ వ్యవస్థాపకురాలు రూపారెడ్డి ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగలను పురస్కరించుకొని మహిళలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం తమకెంతో ఇష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి విజేతగా విజయలక్ష్మి కి 5000, రెండో బహుమతి పావని కి 3000వేలు, మూడో బహుమతికి స్వప్నకి 2000 వేలే రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌లోని వివిధ కాలనీల మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేశంలో రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌కు ఉత్తమ స్టేషన్ అవార్డు

## రావడం అభినందనీయం : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 10) : భారతదేశంలో రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌ను ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా కేంద్రమంత్రి అమిత్ షా తో అవార్డు తీసుకున్న సందర్భంగా సిఐ నాగేంద్రబాబు, ఏసీపీ గంగాధర్‌లను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నింటిని తట్టుకొని ముందుకు సాగడం కత్తిమీద సామేనన్నారు. ఒత్తిడిని తట్టుకొని రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ ముందంజలో నిలబెట్టడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజేఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు, మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించినట్లు అయ్యప్పమాలధారణ కన్యస్వామి బొడ్డు సంతోష్ తెలిపారు. హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్‌లోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి జమ్మిశెట్టి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు భట్టు ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులతో కలిసి అయ్యప్ప పడిపూజలో ప్రత్యేక పూజలలో ధర్మారెడ్డి పాల్గొన్నారని సంతోష్ తెలిపారు. అనంతరం మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానికుల మంగళహారతుల మధ్య అయ్యప్ప గురుస్వాములు, గదస్వాములు, కన్యస్వాములు శబరిమలై అయ్యప్ప దర్శనానికి తరలివెళ్ళడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ గురుస్వాములు కాసుల శ్రీరాములు ప్రజాపతి, మసున శ్రీనివాస్, గదస్వామి సిరగొని నందు, కన్య స్వామి అభినవ్‌తో పాటు నాయకులు మట్ట పాండుగౌడ్, గడెల యాదగిరి, గడెల శంకర్, శివ తదితరులు పాల్గొన్నట్లు బొడ్డు శంకర్ తెలిపారు.

# యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

## మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బాలు నాయక్, జహీర్ ఆజాద్





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బాలు నాయక్, ప్రధాన కార్యదర్శిగా జహీర్ ఆజాద్, ఉపాధ్యక్షులుగా శ్యామల, యాదయ్య, కోశాధికారిగా రవీందర్, సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బాలు నాయక్, జహీర్ ఆజాద్ మాట్లాడుతూ మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుగంధ, జిల్లా నాయకులు అజ్మత్ ఖాన్, శంకర్ నాయక్, తుల్జారామ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లిలో సర్పంచ్ రాజు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

## గజమాలతో బిజెపి కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానం



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 10): మండల పరిధిలో నల్లవెల్లి లో సర్పంచ్ డేరంగుల రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతరం బిజెపి కార్యకర్తలు నాయకులు గజమాలతో శాలువాతో సన్మానించారు. స్నేహితులు. గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు కేకు కట్ చేసి తినిపించారు. భవిష్యత్తులో రాజకీయాలలో పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. జన్మదిన వేడుకలకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పెండ్యాల శ్రీనివాస్. మాదరగొనీ సుధాకర్. అశోక్. కొండ్రు శివ. నరేష్. ఆర్ యాదయ్య. శ్రీధర్ రెడ్డి. జీకే వెంకటేష్. బిజెపి నాయకులు కొండ మధుకర్ రెడ్డి. ఉప సర్పంచ్ పల్లప్ నరేష్. వినోద్ కుమార్. కాకులారం గణేష్. శిరమొని శేఖర్. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల,మేజర్ న్యూస్ (జనవరి 10): నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భగవంతుని వేడుకున్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఆదిభట్ల మున్సిపాలిటీ తొర్రూరు గ్రామం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజా శ్యామలాదేవి అమ్మవారి హోమం మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆధార్ సమస్యలు పరిష్కరించాలి

## -ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) ః ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి ఆధార్ సమస్యలు పరిష్కరించాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఆధార్ నమోదు కేవైసీ నమోదు చేయించుకోవడం కోసం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా గంటల తరబడి నిలబడి ఆధార్ అప్డేట్ చేయించుకోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, వృద్ధులు గంటల తరబడి వేచించిన ఆధార్ తిప్పలు తప్పడం లేదన్నారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజలంతా ఆధార్ నమోదు చేయించడం కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంబంధిత అధికారులు మొండి వైఖరి వీడి వెంటనే మండలానికి నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపూర్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# కెపిహెచ్‌బి పిఎస్‌కు టఫెస్ట్ ఎస్‌హెచ్‌వో




- రూల్స్ ఆయన నైజం-పైరవీలకు నో చాన్స్
- నిస్వార్థంగా ప్రజలకు సేవలందించడమే కర్తవ్యం
- పై అధికారుల ఆదేశాలు తూ.చ తప్పకుండా అమలు
- సిఐ వెంకన్న పనితీరు ప్రశంసనీయం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

కె పిహెచ్‌బి కాలనీ, మేజర్‌న్యూస్: చాలా కాలం తరువాత కెపిహెచ్‌బి పిఎస్‌కు టఫెస్ట్ ఆఫీసర్ నియమితులయ్యారు. ప్రతిష్ఠాత్మక కెపిహెచ్‌బి పిఎస్ పరిధిలో దేశ విదేశాల నుండి వచ్చి స్థిరపడిన వారు ఎందరో నివాసముంటారు. సర్వసంగమాలకు మేళవింపుగా ఉండే కెపిహెచ్‌బి ప్రాంతం విభిన్న మతాలు, విభిన్న జాతులు నివాసముంటారు. ఎలాంటి గొడవ లకు తావులేకుండా ఈ ప్రాంతంలో ప్రజానీకం అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కెపిహెచ్‌బి ప్రాంత ంలో పైరవీలు చేస్తుండే వారు అయితే తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పోలీస్ పోస్టింగ్‌ల్లో పొలిటికల్ జోక్యంకు ఫుల్ స్టాప్ పెడుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ దశాబ్దం తరువాత కెపిహెచ్‌బి ఎస్‌హెచ్ వోగా వెంకన్నను నియమించారు. అయితే వెంకన్న పదవీ బాధ్యతలు తీసుకున్న అనతికాలంలోనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే సామాన్యులకు సమయ మిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. గతంలో ఇలాంటి అధికారి లేకపోవడంతో ఏకంగా స్టేషన్ లో పని చేసే సిబ్బందే అవాక్కవుతున్నారు. సిఐ వెంకన్న పనితీరు ఇతర పోలీసు అధికారులకు ఆదర్శనీయం.

## ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ లో అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఊమెన్ ఆధ్వర్యంలో చక్రిపురం లో బుధవారం ముత్యాల ముగ్గులు పేరిట ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం నిజంగా అభినందనీయం అని, ముగ్గుల పోటీలు మన సంసృాఎతినీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల నర్సింహా రెడ్డి, మహేష్ గౌడ్,గంప కృాఎష్ణ, అభయ ప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 1007 స్థలంపై ఆరోపణలు సరికాదు

## భాగ్యనగర్ సొసైటీ అధ్యక్షుడు రాజా ఉమారెడ్డి




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : భాగ్యనగర్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌ల్లి మండలం సర్వే నెంబర్ 1007 స్థలంపై పూర్తిగా అవగాహన లేకుండా ఆరోపనలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని భాగ్యనగర్ సొసైటీ అధ్యక్షుడు రాజా ఉమారెడ్డి ఆవేధన వ్యక్తం చేసారు. సర్వే నెంబర్ 1007లో ఉన్న స్థలం ఎంత ఉన్నది కూడా తెలియ కుండా ఏదో నొటికి వచ్చినట్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని ఆరోపించారు. సీపీఐ నేత నరసింహ చేసిన ఆరోపనణలను ఖండిస్తూ భాగ్యనగర్ సొసైటీ కమిటీ సభ్యులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రాజా ఉమారెడ్డి మాట్లాడుతూ భాగ్యనరగ్ సొసైటీ భూమి మొత్తం 349 గుంటల భూమిని రైజర్‌జంగ్ వారసులు, భాగ్యనగర్ సొసైటీ ద్వారా చట్టపరంగా రిజిస్టరు చేయవలసి యుండగా, వివిధ కోర్టుల్లో వాద్యములు కొనసాగుట వలన వారి వారసులు రిజిస్టరు చేయుటకు వ్యతిరేకించడం వలన, రంగారెడ్డిజిల్లా కోర్టు వారే భాగ్యనరగ్ సొసైటీకి 167 ఎకరాలు రిజిస్టర్ చేసారని తెలిపారు. ఈ మొత్తాన్ని నాలుగు లే అవుటులుగా గ్రామ పంచాయితీ అనుమతి ఇచ్చిందని తెలిపారు. సుమారు 1400 మందికి భాగ్యనర్ సొసైటీ ప్లాట్లు రిజిస్టరు చేసి పొజీషన్ కల్పించిందని తెలిపారు. సభ్యులు అందరు వారి వారి ప్లాట్లలో పొజిషన్‌లో ఉన్నారని అన్నారు. జిల్లా కోర్టు నుంచి, హైకోర్టు, సుప్రింకోర్టు వరకు అనేక కేసులు ప్రస్తుతానికి ఉండట వలన బిల్లింగ్ పరిమిషన్‌లు తీసుకొనుటకు ప్రయత్నంలో జాప్యం జరుగుతుందని అన్నారు. గతంలో కొన్ని ప్లాట్లకు హైకోర్టు అనుమతి ఇచ్చారని తెలిపారు. కాని ప్లాట్ల ఓనర్లు కట్టుకోవడంలో జాప్యం చేసారని అన్నారు. 2018వ సంత్సరంలో హైకోర్టు భాగ్యనరగ్ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీకి 286 ఎకరాల పట్టా భూమి వారికే చెందుతుందని తెలిపిందని కోర్టు తేల్చిందని అన్నారు. ఈ కుట్రలో ప్రైమ్ ప్రాపర్టీ హస్తం కూడా ఉందని, మా స్థలంపై వారికి ఎప్పటి నుంచో కన్నుపడిందని వారికి కొంతమంది పెట్టుబడి దారులు వారి వెనక ఉండి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే భాగ్యనగర్ హైసింగ్ సొసైటీ సభ్యులం అందరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వారికి మా సమస్యలను వివరిస్తామని మాకు న్యాయం చేయమని కోరుకుంటామని అన్నారు. వెంటనే ప్రభుత్వం, న్యాయస్థానాలు మా సమస్యను త్వరితగతిన పరిష్కరించి మాకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నట్లు భాగ్యనగర్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజా ఉమారెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస గుప్త, వెంకటరమణ, రవిబాబు, విష్ణువర్థన్‌రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, ఎం. లక్ష్మారెడ్డి, సుబ్బారెడ్డి, పి.నరసింగరావు, నందగోపాల్, ప్లాట్ల యజమానులు, యాంఢ్ర సింహాద్రి, హరికృష్ణ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా, జగద్గిరిగుట్టలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం హుండిలు లెక్కింపు చేపట్టారు. గత నాలుగు నెలలకు గాను రూ. 2,90,410 ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు చైర్మన్ ఏ వేణుగోపాలు, జి పాపిరెడ్డి, ఆర్ ప్రవీణ్ కుమార్ గుప్తా, ఈ వెంకటేష్, మహేష్, దేవాలయ అర్చకులు ఎం విజయ్ కుమారాఆచార్యులు, స్థానిక నాయకులు ఏ సత్యనారాయణ, ఈ శివకుమార్, ఎం సురేష్ కుమార్, వెంకటేశులు, మల్లికార్జున రెడ్డి ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఈ హుండీల పర్యవేక్షణ అధికారి వివి సుబ్రహ్మణ్యం, దేవాలయ ఈవో జై కృాఎష్ణమాచార్యుల పర్యవేక్షణలో జరిపించారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : మున్నూరు కావులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరారు. బుధవారం గండి మైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్నూరు కావు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా హెచ్ఎంటీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ డైరీ, బీఆర్ఎస్వీ మేడ్చల్ జిల్లా క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.





కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ విభాగం మరియు మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ భద్రుద్దీన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు తీసుకెళ్తున్న చాదర్ కి బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బోంతు శ్రీదేవి యాదవ్ లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,చర్లపల్లి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.